

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక







సంపుటి: 3 సంచిక: 289 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు బుధవారం, 12 ఆగష్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 289 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR WEDNESDAY, 12 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI




**ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు**
**15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలి అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం**

## ప్రజల భాగస్వామ్యంతో

# పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్

**అధికారులు, ఉద్యోగులు కూడా భాగస్వామ్యం కావాలి**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి**

**వివిధ శాఖల అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**



2లో..

## జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి

పార్లమెంట్‌లో చర్చకు భయపడుతున్న రాహుల్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



2లో..



2లో..

## ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక

వైసిపి హయాంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

పాలకొల్లు సభలో మంత్రి అచ్చన్నాయుడు

## యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

కమ్యూనిస్టులు అబద్ధాల ప్రచారం తగదన్న నిర్మల






2లో..

భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి.శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు.

## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

**132 కు చేరిన మృతుల సంఖ్య**

శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు

సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం





## నేడు పలు దేశాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం

భారత్‌లో కనిపించదని వెల్లడి

న్యూఢిల్లీ: ఆగస్టు 12వ తేదీ బుధవారం ఆషాఢ అమావాస్య ఒకటయితే ..ఇదే రోజు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. అయితే ఇది భారత్‌లో కనిపించదు. మొత్తం 55 దేశాల్లో సంపూర్ణంగా కనిపిస్తుంది. 33 దేశాల్లో పాక్షికంగా కనిపిస్తుంది. స్టేషన్ నోర్డ్, సఫ్ఫార్, బోర్గార్నాస్ , రెక్జావిక్, కెప్లావ్క్, సాన్టాండర్, బిల్బావో, గిజోన్, ఒవిడో, విటోరియా గస్టిజ్, ఎ కొరువా, లుగో, లోగ్రూ, బుర్గోస్, పోన్‌ఫెరాడా, జరాగో తదితర దేశాల్లో సంపూర్ణ సూర్యగ్రహం కనిపిస్తుంది. ఐరోపాలోని పలు ప్రాంతాలు, వాయువ్య ఆఫ్రికా, ఉత్తర అమెరికాలోని కొన్ని భాగాల్లో పాక్షికంగా గ్రహణం కనిపిస్తుంది. ఈ గ్రహణం అసాధారణమైనదని ఐరోపాలోని ఖగోళ శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. స్పెయిన్‌తో సహా ఐరోపా ఖండంలోని కొన్ని ప్రాంతాల్లో సూర్యాస్తమయానికి దగ్గరగా ఈ గ్రహణం సంభవిస్తుంది.

# నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాల్సిందేనని,నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి,పలువురు అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అటు వైపు నిత్యం ప్రయాణించే వారికి ఏళ్ల తరబడి నరకప్రాయంగా మారిందని,అందుకోసమే 2026 దసరా నాటికి పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందేనని సమీక్షలో మంత్రి పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పూర్తి జవాబుదారిగా వ్యవహరిస్తుందనీ,ఏళ్ల తరబడి అవస్థ పడుతున్న ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రయాణం అందించేలా చేద్దామని,అందుకు అనుగుణంగా అధికారులు మనసుపెట్టాలని ప్రత్యేకంగా కోరారు. మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలనీ,రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు జరగాలనీ మంత్రి ఆదేశించారు.కారిడార్ కింద 6.25కి.మీ బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. ప్రతి పది రోజులకు ఒకసారి తాను స్వయంగా క్షేత్రస్థాయి పనుల పురోగతి సమీక్షిస్తానని.. అందుకు తగ్గట్టుగా రోజువారీ వర్క్ ప్రోగ్రెస్ అధికారులు సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ÷-రస్తుతం క్షేత్ర స్థాయిలో నడుస్తున్న పనులపై మంత్రి కూలంకషంగా చర్చించారు.. సైట్ లోని కచ్చితమైన వాస్తవ పరిస్థితులు చెప్పాలని మంత్రి అధికారులు,వర్క్ ఏజెన్సీని అడిగారు. ప్రస్తుతం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 60? మేర పనులు పూర్తయ్యాయని మరో 40శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు. ఇరువైపుల లాంచింగ్ గడ్డర్లతో పనుల్లో వేగం పెంచాలనీ మంత్రి సూచించారు. ఉప్పల్ వైపు నుండి జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు..ఇప్పటికే ఒక స్లాబ్ పూర్తయిందని,రెండో స్లాబ్ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట పనుల వల్ల,వర్షాల వల్ల నిర్మాణం పూర్తికి మరింత సమయం పట్టే అవకాశం ఉన్నదనీ నిర్మాణ సంస్థ సమీక్ష సందర్భంగా విజ్ఞప్తి చేసింది. 2026 అక్టోబర్ 31 నాటికి అందుబాటులోకి తెస్తామని ఇప్పటికే డెడ్ లైన్ పెట్టుకున్నాం..ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఆలోచించాలని మంత్రి అన్నారు. వర్క్ ఏజెన్సీ విజ్ఞప్తి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్

అమరావతి:ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని సీఎం సూచించారు. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్‌వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనమని తెలిపారు. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరిస్తే... ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని.. దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించామని అన్నారు. జులైలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుందని చెప్పారు. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని.. వీటిని అధిగమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

విశాఖపట్నం: జార్ఖండ్‌లో పర్వీస్ కమిషన్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. జెఎంఎం, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు.
జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు.

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

హైదరాబాద్:నిషేధిత ఆస్తుల పిఓబి / 22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు



అమరావతి: సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై జిల్లా, నియోజక వర్గం, మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు. నివేదిక ప్రకారం.. 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం, వాస్తవ వృద్ధిరేటులో 9.9 శాతంతో గత రెండేళ్లుగా జాతీయ
సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. రంగాల వారీగా వ్యవసాయంలో 13.5 శాతం, పారిశ్రామికంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. సాంకేతికత అనుసంధానంతో జీఎస్టీ వసూళ్లు 21శాతం పెరిగి రూ.13,282 కోట్లకు, సాధారణ ఎగుమతులు రూ.16,322 కోట్లకు చేరాయి. వీటితో పాటు ఎస్‌టీపీఐ ఎగుమతులు 32.2శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం మేర పెరగ్గా, రూ.2.88 లక్షల కోట్ల మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల గ్రౌండింగ్‌లో 75.4 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది. ఎల్‌నినో సంక్షోభంలోనూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సానుకూల వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా జీఎస్టీ పన్ను వసూళ్లు.. 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023-24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025-26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశిరచిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానుల వుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు.సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు.మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి ఛైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

న్యూఢిల్లీ: కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి.శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్పిరియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది. ఎల్ సాల్వడార్, మెక్సికోతోపాటు అమెరికా కూడా అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది.

## యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

### కమ్యూనిస్టులు అబద్దాల ప్రచారం తగదన్న నిర్మల

న్యూఢిల్లీ: రూపే, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యూన్గి÷డ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ల ద్వారా జరిపే లావాదేవీలకు ఛార్జీలు వసూలు చేస్తారన్న అనుమానాలపై ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు ఇలాంటివి ప్రచారం చేయడంలో ముందుంటారని ఎద్దేవా చేశారు. వీటిని ఉపయోగించే వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరని పేర్కొన్నారు. కొన్ని రకాల లావాదేవీలకు మాత్రర భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దీనిని ఇంకా ఖరారు చేయలేదని, తరువాత నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ఛార్జీలు వసూలు చేసేందుకు వీలు కలిగేంచేలా చట్టాన్ని సవరించామే తప్ప, వినియోగదారుల నుంచి ఇప్పటికిప్పుడు వసూలు చేయడానికి కాదని చెప్పారు. ఏ వస్తువుపై ఎండీఆర్ వసూలు చేయాలి, ఎంత ధరకు పరిమితం చేయాలన్న దాన్ని తరువాత నిర్ణయిస్తామని తెలిపారు. యూపీఐ విధానాన్ని 2016లో ప్రారంభించగా, అప్పటి నుంచి ఉచితంగా సేవలు
అందిస్తున్నట్టు చెప్పారు. అది కొనసాగుతుందని తెలిపారు. చిరు వ్యాపారులపై భారం పడబోదన్నారు. అమెరికా ఒత్తిడి మేరకే యూపీఐ చెల్లింపులపై రుసుములు వసూలు చేయాలని నిర్ణయించారని సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు.



## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్:: అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. కొత్త పింఛన్ల కోసం అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు చేయలేదు. గత ప్రభుత్వాల హయాంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న ఎలిజిబిలిటీ క్రైటీరియానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రామాణికంగా తీసుకుంటోంది. 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారమే అర్హతను పరిశీలిస్తారు. ప్రజాపాలన వారోత్సవాలు, 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే అందిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. గతంలో దరఖాస్తు చేసి, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా ఇప్పటి వరకు దరఖాస్తు చేయని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు.
అర్హత నిర్ధారణ కోసం సంబంధిత శాఖల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను పొందేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. వితంతువులకు భర్త మరణ ధ్రువపత్రం, ఒంటరి మహిళలకు సెపరేషన్ లేదా స్థానిక విచారణ నివేదిక, గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ, చేనేత కార్మికులకు చేనేత-జౌళి శాఖ ధ్రువీకరణ, ఫైలేరియా బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ ధ్రువీకరణ అవసరం. దరఖాస్తుల పరిశీలన అనంతరం నిర్దేశిత అధికారులు క్షేత్రస్థాయిలో అర్హతను తనిఖీ చేస్తారు. ఆ తర్వాత అర్హుల జాబితాను జిల్లా స్థాయికి పంపి, జిల్లా కలెక్టర్ ఆమోదంతో పింఛన్ మంజూరు ప్రక్రియ పూర్తి చేస్తారు. ప్రతి అర్హుడికి చేయూత అందించాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సమాఖ్యలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా ప్రతి అర్హత కలిగిన వితంతువు, ఒంటరి మహిళకు దరఖాస్తు చేసుకోవడం, అవసరమైన ధ్రువపత్రాలు పొందడంలో సహకరించాలని సూచించారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరిస్తారు. దరఖాస్తులతో పాటు వివరాలను చేయూత పోర్టల్‌లో నమోదు చేసే పక్రియను కూడా వెంటనే చేపట్టనున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులైన వారికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పక్రియను వేగవంతం చేసింది.

## ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక

భీమవరం: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన
మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యించుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని వివరించారు.
ప్రస్తుతం మన రాష్ట్రం వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేస్తుందని చెప్పారు. 2019లో ఆవేశానికి లోనై ఓ దొంగను, ఓ దోపిడీదారుడిని, ఓ గొడ్డలి పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. గొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్ని గౌరవించి అధికారం ఇస్తే సర్వ నాశనం చేశాడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇటువంటి పార్టీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు హెచ్చరించారు. ఆక్వా రంగాన్ని నాశనం చేసిన వ్యక్తి, పరామర్శ పేరుతో రైతుల దగ్గరకు వస్తే, ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని ప్రజలను ఆయన సూటిగా ప్రశ్నించారు. జగన్ హయాంలో అక్వా ఫీడ్‌కు అవసరమైన వస్తువుల ధరలు పెరగక పోయినా.. వాటి ధరలు ఆరు సార్లు పెంచారని చెప్పారు. త్వరలో ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్ ధరలను 50 శాతం తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అదే జరిగితే అక్వా ఫీడ్ ధరలు తగ్గుతాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
పాలకొల్లులో వేలాది మంది ఆక్వా రైతుల సమక్షంలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి జీవో నెం.57 విడుదల చేయడం ఒక చారిత్రాత్మక ఘట్టం అని అచ్చన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, ప్రధానమంత్రి మోడీ ఆశీస్సులతో ఆక్వా రైతులకు ఇచ్చిన కీలక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. జోన్, నాన్‌జోన్‌తో సంబంధం లేకుండా, పదెకరాల పరిమితి లేకుండా అర్హులైన ప్రతి ఆక్వా రైతుకూ యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందిస్తూ రైతుల సమక్షంలోనే జీవో విడుదల చేశాం అన్నారు.
గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఆక్వా విద్యుత్ సబ్సిడీకి కేవలం రూ.724 కోట్లు ఖర్చు చేస్తే, మన కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే విద్యుత్ సబ్సిడీ కోసం రూ.1,150 కోట్లు కేటాయించి రైతుల పట్ల మనకున్న కట్టుబాటును చాటుకుందన్నారు..2014-19 మధ్య ఆక్వా రంగంలో సాధించిన వృద్ధిని మళ్లీ పునరుద్ధరించి, సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను బ్లూ ఎకానమీలో దేశానికే ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యతను మన ప్రభుత్వం తీసుకుంటుంది. ఆగస్టు 12 నాటికి 26 నెలలు పూర్తి చేసుకుంటున్న మన కూటమి ప్రభుత్వం, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చింది. రూ.4 వేల వరకు పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల సాయం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకారులు మరియు ఆటో డ్రైవర్లకు రూ.20 వేల ఆర్థిక లబ్ది అందిస్తూ ప్రజా సంక్షేమంలో రికార్డు సృష్టించాం అన్నారు.. గత పాలనలో వెంటిలేటర్‌పైకి వెళ్లిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్రమంగా దారిన తెస్తూ, సకాలంలో జీతాలు, పెన్షన్లు చెల్లిస్తున్నాం.అంతర్జాతీయ మార్కెట్ సవాళ్లు, అమెరికా విధించిన టారిఫ్‌లు, రొయ్యల ధరలు పడిపోవడం వంటి సంక్షోభాలు వచ్చినప్పుడు ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోలేదు. రైతులను, పారిశ్రామిక వేత్తలను నేరుగా ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర మంత్రుల ముందు కూర్చోబెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేశాం. ఆక్వా ఫీడ్ ధరలను ఇష్టానుసారంగా పెంచకుండా నియంత్రించేందుకు రైతులు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. గతంలో వైకాపా ప్రభుత్వం తొలగించిన ట్రాన్స్‌ఫార్మర్ల సబ్సిడీ భారాన్ని, విస్మరించిన ఆక్వా యూనివర్సిటీ నిర్మాణ పనులకు రూ.27 కోట్ల బకాయిలు చెల్లించి మరీ మళ్లీ గాడిలో పెడుతున్నాం. సాగునీటి రంగానికి గతంలో రూ.57 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఐదేళ్ల వైకాపా పాలనలో ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయకుండా నిర్వీర్యం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రమిస్తోంది. చేసిన మంచిని ప్రజలకు వివరించడం, ఆధారాల్లేకుండా వైకాపా చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం మన బాధ్యత. రాష్ట్ర అభివృద్ధిలో మళ్లీ ఎలాంటి వెనకడుగు వేయకుండా, ఆక్వా రంగాన్ని కాపాడి, రైతులకు అండగా నిలుస్తున్న మన పనిచేసే కూటమి ప్రభుత్వానికి ప్రజలు మరియు ఆక్వా సోదరులు పరిపూర్ణ ఆశీస్సులు అందించాలని కోరుతున్నానని మంత్రి అన్నారు.



# ఎస్.ఐ.ఆర్ లో భాగంగా 1,68,218 నోటీసులు జారీ

**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఎస్.ఐ.ఆర్ లో భాగంగా 1,68,218 నోటీసులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో మంగళ వారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**నియోజక వర్గాల వారీగా ఈ విధంగా ఉన్నాయి.**

తాడికొండ - 24,862
మంగళగిరి - 29,456
పొన్నూరు - 27,095
తెనాలి - 4,459
ప్రత్తిపాడు - 19,556
గుంటూరు పశ్చిమ - 30,022
గుంటూరు తూర్పు - 32,768

ఆగస్టు 30వ తేదీ వరకు క్లెయిమ్ లు, అభ్యంతరాలు సమర్పించవచ్చు. ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్ లు, అభ్యంతరాలు జూలై 31వ తేదీ నుండి స్వీకరించడం జరుగుతోందన్నారు. ఆగస్టు 30వ తేదీ వరకు సంబంధిత బీూా లకు లేదా స్థానిక ూాజు=ూా / తహశీల్దారు /సహాయ ఓటర్ల నమోదు అధికారి /ఓటర్ల నమోదు అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేనివారు, ఓటరుగా నమోదు చేసుకొనుటకు ఫారం-6 తోపాటు డిక్లరేషన్ ఫారం (Annexure - -D) కూడా జతపరచి ఆగస్టు 30వ తేదీ వరకు సంబంధిత BLO లకు/స్థానిక తహశీల్దారు /ఓటర్ల నమోదు అధికారి కార్యాలయంలో సమర్పించవచ్చని వివరించారు. క్లెయిమ్ లు, అభ్యంతరాలను విచారించి ERO లేదా AERO సెప్టెంబర్ 27వ తేదీ లోపు తగిన నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ముసాయిదా జాబితాలో ఉన్న ఓటర్లలో, 2002 ఎస్.ఐ.ఆర్ వివరాలు సమర్పించనివారికి (No mapping) లేదా వివరాలు తప్పుగా ఉన్నాయని గుర్తించిన వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నోటీసు అందిన అభ్యర్థులు ఎన్నికల కమీషన్ పేర్కొన్న 11 రకాల ధృవీకరణ పత్రాలు (డాక్యుమెంట్ల)లో, వారి వద్ద ఉన్న ఏదో ఒక డాక్యుమెంటును AERO/EROకి సమర్పించాలనిసూచించారు. ఆయాడాక్యు మెంట్లను పరిశీలించి ERO నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.

**డాక్యుమెంట్ల జాబితా**

కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం/ PSUలోని రెగ్యులర్ ఉద్యోగి లేదా పెన్షనర్‌కు జారీ చేసిన ఏదైనా గుర్తింపుకార్డు/ Pension Payment Order.

01.07.1987కు ముందు భారతదేశంలో ప్రభుత్వం/స్థానిక సంస్థలు / బ్యాంకులు / పోస్టాఫీసు / LIC / PSU లు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు / సర్టిఫికేట్ / డాక్యుమెంట్.

సంబంధిత అధికారి జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం (Birth Certificate).

పాస్‌పోర్ట్.

గుర్తింపు పొందిన బోర్డులు/విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ / విద్యా ధృవీకరణ పత్రం.

సంబంధిత రాష్ట్ర అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం (Permanent Residence Certificate).

అటవీ హక్కుల ధృవీకరణ పత్రం (Forest Right Certificate).

సంబంధిత అధికారిజారీ చేసిన OBC / SC / ST లేదా ఇతర కుల ధృవీకరణ పత్రం.

జాతీయ పౌరుల రిజిస్టర్ (National Register of Citizens - NRC) - (అమలులో ఉన్న ప్రాంతాల్లో)

రాష్ట్ర / స్థానిక సంస్థలు రూపొందించిన కుటుంబ రిజిస్టర్ (Family Register).

ప్రభుత్వం జారీ చేసిన భూమి / ఇల్లు కేటాయింపు ధృవీకరణ పత్రం.

ఆధార్‌కు సంబంధించి, ఎన్నికల కమిషన్ 2025 సెప్టెంబర్ 9వ తేదీన జారీ చేసిన లేఖ No. 23/2025-ERS/Vol.II ద్వారా ఇచ్చిన ఆదేశాలు వర్తిస్తాయన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాజధాని పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సి.ఆర్.డి.ఏ కార్యాలయంలో మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 13వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించుటకు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, న్యాయాధికారులు, అఖిల భారత సర్వీసుల అధికారులు, మీడియా తదితరులు కూర్చునే ప్రదేశాల వద్ద ఏర్పాట్లు చేయాలని అన్నారు. అతిథులు వచ్చే మార్గాలు, పార్కింగ్ ప్రదేశం, వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ ప్లాన్ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని ప్రదర్శించే శకటాలు తయారీ పూర్తి చేయాలని, 13వ తేదీన జరిగే తుది రిహార్సల్స్ లో పూర్తి స్థాయిలో ప్రదర్శన చూపాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. అంతకముందు 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్, స్టీల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవాల దృష్ట్యా ఏర్పాట్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహసిల్దార్ హరిబాబు పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకూ న్యాయ పోరాటం చేస్తాం : అంబటి రాంబాబు



**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** తనపై అక్రమ కేసులు పెట్టి వేధించాలని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. టీడీపీ సోషల్ మీడియాలో వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్సార్సీపీ నేతలపై ఏఐ మార్ఫింగ్ వీడియోలతో కించపరుస్తున్నారని చెప్పారు. జగన్, ఆయన కుటుంబ సభ్యులను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని అన్నారు. ఈమేరకు మంగళవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను కలిసి 3 రకాలైన వినతి పత్రాలు అందజేసి, ఫిర్యాదు చేశారు. పెమ్మసాని చంద్రశేఖర్ పై సోషల్ మీడియాలో వ్యంగ్యంగా మాత్రమే పోస్ట్ పెట్టడం జరిగిందని తెలిపారు. తన ఇంటిపై దాడి చేసిన కారణంగానే ఆ పోస్ట్ పెట్టడం జరిగిందని అంబటి వివరణ ఇచ్చారు. అయితే తనపైఅక్రమ కేసులు పెడుతున్న పోలీసులు తాను చేసిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఒక నేరానికి సంబంధించి ఒక కేసు మాత్రమే పెట్టాలని చెప్పారు. అయితే టీడీపీ వారికి ఒక న్యాయం, మిగిలిన వారికి మరొక న్యాయం అనే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం జరిగే వరకూ న్యాయపోరాటం చేస్తానని అంబటి స్పష్టం చేశారు.

## డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం దారుణం : ఎమ్మెల్యే గళ్లా మాధవి




**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగాడీఎస్సీపై వైసీపీనేతలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే కుట్రలో భాగమేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. డీఎస్సీ ఫలితాలు విడుదలైన వెంటనే తెనాలి మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు(పీఏ) ఉత్తమ ఫలితాలు సాధించారని వైసీపీ నాయకులే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి అభినందనలు తెలిపారని గుర్తుచేశారు. అప్పుడు డీఎస్సీ ప్రక్రియపై ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయకుండా, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం అదే డీఎస్సీని బోగస్ గా చిత్రీకరించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల పేరుతో మోసం జరిగిందని, డీఎస్సీ నిర్వహణ విషయంలో కాలయాపన తప్ప మరోటి చేయలేదని విమర్శించారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి వేలాది మంది యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. విద్యారంగ సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ విషయంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాయని గళ్ళా మాధవి కొనియాడారు. నిరుద్యోగ యువత ఆశలను నెరవేర్చిన కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు నమ్మరని అన్నారు. తమ పార్టీకి చెందిన వ్యక్తులు ఎంపికైతే గొప్పలు చెప్పుకుని, ఇప్పుడు అదే డీఎస్సీని బోగస్‌గా విమర్శించడం వైసీపీ నాయకుల రాజకీయ అవకాశవాదానికి పరాకాష్ట అని విమర్శించారు. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకుని, అసత్య ప్రచారాలకు స్వస్తి పలకాలని వైసీపీ నేతలకు ఎమ్మెల్యే హితవు పలికారు.

## గ్రీన్ గుంటూరులో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం



**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గ్రీన్ గుంటూరులో భాగంగా ఆటోనగర్ ఎ.పి.ఐ.ఐ.సి ప్రాంగణంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఎ.పి.ఐ.ఐ.సి గుర్తించిన ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి.నజీనా బేగం పాల్గొన్నారు. మొక్కలు నాటారు. అనంతరం ఆమెమాట్లాడుతూ గ్రీన్ గుంటూరు కార్యక్రమం ఉన్నతమైన కార్యక్రమం అన్నారు. ఆహ్లాదకర వాతావరణం కల్పించుటమే కాకుండా వాతావరణ సమతుల్యతకు దోహదం చేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం కూడా ప్రతీ ఒక్కరూ ఆరు అడుగుల మొక్కలను నాటి సెల్ఫీ తీసి పంపించాలని కోరడం జరిగిందన్నారు. గుంటూరు నగరాన్ని హరిత నగరంగా, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుటకు తీసుకున్న సంకల్పంలో భాగస్వామ్యమై పచ్చదనాన్ని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఐ.ఐ.సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్టైఫండ్ పెంచడం లేదని జూనియర్ డాక్టర్ల ఆవేదన

**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు మంగళవారం నల్ల రిబ్బన్లు ధరించి సమ్మె చేపట్టారు. స్టైఫండ్ పెంచాలని, గత రెండేళ్ళుగా తమకు స్టైఫండ్ పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటకలో కూడా తాజాగా స్టైఫండ్ పెంచారని గుర్తుచేశారు. రిటైర్మెంట్ వయస్సు పెంపుదల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.






## దర్శక రచయిత నటుడు కృష్ణేశ్వరరావు మృతి



**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రముఖ నాటక దర్శక రచయిత, సినీనటుడు కృష్ణేశ్వరరావు (71) గుంటూరుఏటీ అగ్రహారంలో తుదిశ్వాస విడిచారు. గడిచిన పదేళ్లుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న ఆయన మంగళవారం ఉదయం మరణించారు "ఊరేగింపు" అనే సినిమా ద్వారా సినీరంగానికి పరిచయం అయ్యారు. విరూపాక్ష, నాంది, ఘోస్ట్, గోపి గోపిక గోదావరి ఇలా మొత్తం 40కి పైగా సినిమాల్లో నటించారు. ఆయన అంత్యక్రియలు బుధవారం గుంటూరు స్తంభాల గరువులోని మహా ప్రస్థానంలో జరగనున్నాయి.

# కాపునాడు గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం నియామకం

**గుంటూరు, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాపునాడు గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటయింది. జిల్లా అధ్యక్షుడుగా చలువాది రాంబాబు నియమితులయ్యారు. అదేవిధంగా యువజన విభాగం అధ్యక్షుడుగా గోలి శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం అమరావతి రోడ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాపునాడు జాతీయ అధ్యక్షుడు గాళ్ళ సుబ్రమణ్యం చేతుల మీదుగా రాంబాబు, శ్రావణ్ కుమార్ నియామక పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు జోన్ 3 అధ్యక్షుడు బొందలపాటి వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యర్రగోపు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాగం సదాశివరావు, విజయవాడ సిటీ అధ్యక్షుడు పరుచూరి కరుణాకర్, సూరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడారు. ఈనెల 16వ తేదీన విజయవాడలో కాపు జేఏసీ సమావేశం జరుగుతుంది. కాపు ప్రతినిధులు అందరూ హాజరై జయప్రదం చేయాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాపులకు రిజర్వేషన్ కల్పించాలి. విదేశీ విద్యకు నిధులు విడుదల చేయాలి. కాపు భవనాలు నిర్మించి, కాపు కార్పొరేషన్ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా తమకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో కాపునాడుని మరింత బలోపేతం చేసి, కాపుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని రాంబాబు, శ్రావణ్ తెలిపారు.



# వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించాలి

## ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు




**గుంటూరు, 11 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా రైతులకు అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో లాం లోని కృష్ణ ఆడిటోరియంలో నిర్వహించిన కిసాన్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం, వ్యవసాయ అనుబంధ శాఖల విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను రైతులు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతిక పరి జ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన ఫలితాలను, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, వాటి ప్రయోజనాలను వారు పొందేలా చేయడంలో ఇటువంటి కిసాన్ మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. డాక్టర్‌కు రోగికి ఉన్న అవినాభావ సంబంధం మాదిరిగానే వ్యవసాయ శాస్త్ర వేత్తకు రైతుకు మధ్యసన్నిహిత సంబంధం ఉండాలని ఆయన అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి శాస్త్రీయ పరిష్కారాలను సూచించాలని పేర్కొన్నారు. దేశానికి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించే జిల్లాగా గుంటూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, నూతన సాగు పద్ధతులను అందిపుచ్చుకోవడంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణను విస్తృతంగా చేపట్టడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని తెలిపారు. కిసాన్ మేళా లో రైతులకు వివిధ వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ అనుబంధ రంగాల పై నిపుణు లు అవగాహన కల్పించారు. రైతులు తమ సందే హాలను శాస్త్రవేత్తలను నేరుగా అడిగి నివృత్తి చేసుకునేలా ముఖా ముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వ్యవసాయ అను బంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన రైతులకు ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ రామచంద్రరావు, లాం ఫారం ఏడీఆర్ దుర్గాప్రసాద్, ఆత్మ పీడీ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ సత్యనారాయణ, మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, డీపీఎం రాజకుమారి పాల్గొన్నారు.

# ఏ కష్టమొచ్చినా నేనున్నా : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, 11 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండేళ్ల పాలన- ఇంటింటికి ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో "మన ఇంటికి- మన నసీర్" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లీడర్ నుంచి కేడర్ వరకు ఉత్సాహంతో ముందుకు కదిలారు. గురువారం స్థానిక బాలాజీ నగర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిగుమ్మానికి వెళ్లి ఎమ్మెల్యే నసీర్ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అవకాశం ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటి వద్దకే సంక్షేమాన్ని తీసుకొస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రజల మంచినీటి అవసరాలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టామన్నారు. దీంతోపాటు పార్కుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ ల



నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. ఇది కేవలం ఇంటింటికి ప్రచారమే కాదని ప్రజలకు, ప్రభుత్వానికి వారధి నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజలకు ప్రభుత్వం తోడుగా నిలుస్తుందనే నమ్మకాన్ని కలిగిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి రాజధాని ఎక్కడ అని గూగుల్ అడిగినా చెప్పలేని పరిస్థితి అని విమర్శించారు.కూటమి ప్రభుత్వంలో ముఖ్య



మంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.

**రూ.1.35 కోట్లతో ఔట్ ఫాల్ డ్రెయిన్ కు శంకుస్థాపన :** స్థానిక జామియానగర్ గొట్టాల రోడ్లు రూ.1.35 కోట్లతో ఔట్ ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతంలో మురుగు నీటి సమస్య లేకుండా చేసేందుకు ముందడుగు వేశామని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో శానిటేషన్ సమస్య రానివ్వకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులను వేగవంతం చేపడతామన్నారు.

# ఏఎన్‌యూ స్వర్ణోత్సవ వేడుకల్లో విశిష్ట వ్యక్తులకు సత్కారం



**గుంటూరు, 11 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవవేడుకల సందర్భంగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి విశేషంగా సేవలందించిన దాతలు, ప్రముఖులు, విద్యావేత్తలను ఘనంగా సత్కరించనున్నట్లు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు రెక్టార్ ఆచార్య రామినేని శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు తెలియజేశారు. స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం డా. డైక్‌మన్ & డా. జాన్ డేవిడ్ ఆడిటోరియంలో జరిగే దాతల సత్కార కార్యక్రమం వివరాలను వారు వెల్లడించారు. 1976లో స్థాపించబడిన విశ్వవిద్యాలయం 2026లో 50వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏడాది పొడవునా స్వర్ణోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయానికి వివిధ రూపాల్లో సేవలందించిన దాతల సత్కార కార్యక్రమానికి ఏఎన్యూ ఉపకులపతి ఆచార్య కే. గంగాధర్ రావు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, వనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా అరుణ్ కుమార్ మొహంతి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్యకే మధుమూర్తి హాజరు కానున్నారు. అదే విధంగా డా.బయ్యపు శ్రీకృష్ణమూర్తి, జాగర్లమూడి మురళీ మోహన్,ఎల్.వి.సుబ్బయ్యం,తులసిరామ చంద్ర ప్రసాద్, డా.జి.ఎన్.జి. అయ్యంగార్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, పాలేటుగు లక్ష్మణరావు, డా. రాయపాటి శ్రీనివాస్, ముద్దు లేని శ్రీనివాస్, డా.వై.వి.ఆంజనేయులు, శివరామకృష్ణ ప్రసాద్, ఎఫ్ సిఎ, ఎం.కమలాకర్ బాబు, కర్రి గోపాల కృష్ణ, హేమంత్ రెడ్డి, ఎన్. భారతి, ఐఎఫ్ఎస్సి, షేక్ షమీమ్ భాను, రెవ. డా. కె.ఎఫ్. పీరదేషి బాబు తదితరులను కూడా సత్కరించనున్నారు.

**ఏఎన్యుకు జాతీయ గుర్తింపు :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక ఇండియా టుడే ఎండిఆర్ఏ బెస్ట్ యూనివర్సిటీ ర్యాంకింగ్ 2026లో జాతీయస్థాయిలో సత్తా చాటిందని ఐక్యూ ఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆలపాటి కృష్ణ సత్య తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల సాధారణ విభాగంలో పదవ ర్యాంకు సాధించి టాప్‌టెన్‌లో స్థానం సంపాదించింది. అదేవిధంగా గత మూడేళ్లుగా విశ్వవిద్యాలయం సాధించిన నిరంతర విద్యా ప్రగతి నాణ్యతా ప్రమాణాల మెరుగుదలకు గుర్తింపుగా టాప్ ఫైవ్ మోస్ట్ ఇంప్రూవ్డ్ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఒకటిగా ఏఎన్యూ నిలిచింది.

# నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (NMMS) 2025లో కొత్తవలస విద్యార్థుల ప్రతిభ



**కొత్తవలస, 11 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (NMMS) 2025లో విజయనగరం జిల్లా కొత్తవలస మండలం ఏపీ మోడల్ స్కూల్ లో ఏడుగురు విద్యార్థులకు స్కాలర్‌షిప్ లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (NMMS)-2025 పరీక్షా ఫలితాలలో ఏపీ మోడల్ స్కూల్, కొత్తవలస (విజయనగరం జిల్లా) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల నుండి హాజరైన విద్యార్థులలో మొత్తం ఏడుగురు (7) విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులలో కొమినేన హేమలత, పిల్లి తేజేశ్వర్, చొక్కాకుల యోగిత, పూడి తేజ మణికంఠ, మాటల యశ్వంత్, షేక్ పర్వీన్, షేక్ సఫియా ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ జి. ప్రసన్నలక్ష్మి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.


**ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ** "ఈ విద్యార్థుల విజయం వారి కష్టానికి, పట్టుదలకు మరియు మా ఉపాధ్యాయ బృందం అందిస్తున్న నాణ్యమైన బోధనకు నిదర్శనం. (NMMS) స్కాలర్‌షిప్ విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతో తోడ్పడుతుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇటువంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో రాణించడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం. ఎంపికైన ఏడుగురు విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు నా హృదయపూర్వక అభినందనలు. భవిష్యత్తులో వీరంతా మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

# గుంటూరు జిజిహెచ్ లో 'గుడ్ క్లినికల్ ప్రాక్టీస్'పై అవగాహన



**గుంటూరు, 11 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 29న 'గుడ్ క్లినికల్ ప్రాక్టీస్'పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుందరాచారి తెలిపారు. అనాటమీ విభాగంలోని ధన్వంతరి హాల్లో జరగనున్న ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ నాణ్యతకు కోల్డ్ చైన్ నిర్వహణ కీలకం : డిఎంహెచ్ఓ



**గుంటూరు, 11 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** వ్యాక్సిన్లను o2లీసి నుంచి o8లీసి ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలని డి ఎం హెచ్ ఓ కె.విజయలక్ష్మి ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ఫార్మసీఅధికారుల సమీక్షా మావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకు రెండుసార్లు ఉష్ణోగ్రతలను నమోదు చేయాలన్నారు. కోల్డ్చైన్ పరికరాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వ్యాక్సిన్లను ఎఫ్ ఇ ఎఫ్ ఓ విధానంలో వినియోగించాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ ఈ.అన్నపూర్ణ, వ్యాధి నిరోధక టీకాల అధికారి ఏ. శ్రీవల్లి, ఫార్మసీ అధికారి సిహెచ్ రాధాకృష్ణ, మొదలైన వారు పాల్గొన్నారు.

# బాపట్ల ఏరియా ఆసుపత్రిలో 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలు ప్రారంభం

## బాలింతలను, పసిపాపలను సురక్షితంగా ఇళ్లకు చేర్చడంలో 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు కీలకం ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ రాజు, మాలకొండయ్య

**బాపట్ల, 11 ఆగష్టు 2026, భారత్ ప్రతి నిధి న్యూస్ :** బాపట్ల ఏరియా వైద్యశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' (102) వాహనాలను బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య మంగళవారం వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా వాహనాన్ని నడిపి అందులోని సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో



ప్రసవించిన బాలింతలను, పసిపాపలను సురక్షితంగా ఇళ్లకు చేర్చడంలో 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు అత్యంత కీలకమైనవని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచిత నాణ్యమైన వైద్య రవాణా సేవలను అందించడానికి ఈ నూతన వాహ



నాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం మాతా శిశుసంక్షేమానికి అత్యంతప్రాధాన్యత ఇస్తుందని పేర్కొంటూ ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ మరియు జల వనరుల ఆక్రమణలను ఉపేక్షించవద్దు




## జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట

**బాపట్ల, 11 ఆగష్టు 2026, భారత్ ప్రతి నిధి న్యూస్ :** బాపట్ల జిల్లాలో వక్ఫ్ బోర్డు పరిధిలోని ఆస్తులకు సంబంధించి ఎలాంటి అక్ర మాలు,ఆక్రమణలు జరిగినవెంటనే గుర్తించి తొలగించాలని జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాకలెక్టరేట్ న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా వక్ఫ్ బోర్డు, వాచ్‌డాగ్ కమిటీ ఆన్ వాటర్ బాడీస్ సమీక్షా సమావేశాలలో ఆమె మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులు ఇతరుల పేర్లపై ఉంటే వాటిని మార్చి బోర్డు పేరుతో నమోదు చేయడంతో పాటు, ఆక్రమణదారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని చెరువులు, కుంట లు, కాలువలు వంటి జల వనరుల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించి, వాటిపై ఉన్న ఆక్రమణలను వేగవంతంగా తొలగిం చేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో డిఆర్వో లవన్న, ఆర్డివోలు, ఇరిగేషన్ మరియు వక్ఫ్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ





**చెరుకుపల్లి, 11 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** మండల కేంద్రమైన చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం మండల పరిధిలోని అంగన్వాడీ వర్కర్లకు జ్ఞాన జ్యోతి 120రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి విడత మూడురోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి తాసిల్దార్ కే.సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు సమగ్రా భివృద్ధి లో ముఖ్యపాత్ర అంగన్వాడి వర్కర్స్ దేనని ఈ ట్రైనింగ్ లో నేర్చుకున్న విషయాలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అనంతరం పల్లపట్ల సిడిపిఓ అనసూయ మాట్లా డుతూ అంగన్వాడి కేంద్రాలు సమ్మిళిత విద్య, ఆంగ్ల బోధన, ఆర్ఎల్ఎం అంగనవాడి అభివృద్ధిలో తల్లులను భాగస్వాములను చేయాల్సి ఉంటుందన్నారు. మరోముఖ్యఅతిథి మండల విద్యాశాఖ అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి విద్యను అభ్యసించడంలో అంగన్వాడీల పాత్రకీలకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే. లక్ష్మీనారాయణ, అంగన్వాడి సూపర్వై జర్ డి. ధనలక్ష్మి ,పిట్టు సాంబశివా రెడ్డి, కే. దినేష్, కాటూరి నాగేశ్వరరావు, డిఆర్‌డి లు, అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 102 తల్లి-బిడ్డ వాహనాలతో గర్భిణీలకు రవాణా కష్టాలు తీరుతాయి

## మాతాశిశు ఆరోగ్య రక్షణకు భరోసా.. జిల్లాకు 18 నూతనంగా 102 'తల్లి-బిడ్డ' వాహనాలు మంజూరు

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ బ్యూరో, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గర్భిణీలకు రవాణా కష్టాలు దూరం చేయడంతో పాటు, మాతా శిశు మరణాలను అరికట్టడమే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా 18 కొత్త '102' తల్లి-బిడ్డ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు కేటాయించిన నూతన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్-102 వాహనాలను మంగళవారం కాకినాడ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

**ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ప్రత్యేక చొరవతో జిల్లా వ్యాప్తంగా 18 '102'



తల్లి-బిడ్డ వాహనాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందడానికి ఈ వాహనాలు ఎంతగానో దోహదపడ తాయని పేర్కొన్నారు. రాష్ట్రం లో మాతా మరియు శిశు మరణాలను పూర్తిగా తగ్గించి,జీరో శాతా నికి తీసుకు వచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వివాహన అందుబాటు లోకి తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేలా మొత్తం 18 కొత్త వాహనాలను కేటాయించడం జరిగిందని, ఈ వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలు తమ ఇళ్ల నుంచి ఆసుపత్రికి, అదేవిధంగా ప్రసవం తర్వాత తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి పూర్తి వీలుంటుందన్నారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 వాహనాల సేవలను పొందాలనుకునే గర్భిణులు వారి పరిధిలోని ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా హై-రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గర్భిణీ స్త్రీలు సాధారణ వైద్య సేవలు ఈవాహనం ద్వారా చేయించు కోవాడానికి కూడా వాహనాలను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ఈవాహనాల సేవలకు సంబంధించి జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకుంటుందని, ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాప్రజానీకం తరపున ముఖ్యమంత్రివర్యులకు, ఉపముఖ్యమంత్రి వర్యులకు వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. అనిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసన్, సీఎస్ఆర్ఎంఓ డా. మెహర్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి నిర్వచనం కూటమి ప్రభుత్వ పాలన

## 23వ డివిజన్ నందు నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ బ్యూరో, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అభివృద్ధి సంక్షేమానికి నిర్వచనం కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన అని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్థానిక 23 డివిజన్ నందు పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించారు. అనంతరం ఘాటీ సెంటర్ నందు ఉన్న అన్న క్యాంటీన్ ను విజిట్ చేసి అన్న క్యాంటీన్ నందు మౌలిక సదుపాయాలను పరిశీలించి, కూటమి ప్రభుత్వం అందిస్తున్న భోజన ఏర్పాటుపై భోజనాలు చేస్తున్న వారితో మాట్లాడి ఆహార ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ



పథకాల ఫలాలు అందేలా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పారదర్శకమైన పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గెడ్డం పూర్ణచంద్ర శేఖర్, పాలిక నాని, మేడిశెట్టి బుజ్జి, రాళ్లపూడి ప్రకాష్, వరదా



దొరబాబు, గబ్బర్, అయినవిల్లి పద్మ, శ్యామల, చిక్కాల అభినవ్, సూర్యనారాయణ రాజు, డబ్బీరు జగదాంబ, యేసు, మేరేటి లక్ష్మీ దుర్గ, ఉద్దేశి వీరబాబు, తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, మేడిశెట్టి బుజ్జి, రాళ్లపూడి ప్రకాష్, వరదా దొరబాబు, గబ్బర్, అయినవిల్లి పద్మ, శ్యామల, చిక్కాల అభినవ్, సూర్యనారాయణ రాజు, డబ్బీరు జగదాంబ, యేసు, మేరేటి లక్ష్మీ దుర్గ, ఉద్దేశి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో కష్టపడే వారికి గుర్తింపు

## మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ బషీరుద్దీన్ నియామకం అభినందనీయం : కురసాల కన్నబాబు

**కాకినాడ బ్యూరో, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సముచిత గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి, వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు. కాకినాడకు చెందిన అబ్దుల్ బషీరుద్దీన్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించడం ద్వారా పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో సారి చాటిచెప్పారని పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ వైద్య నగర్‌లోని కురసాల కన్నబాబు నివాసంలో అబ్దుల్ బషీరుద్దీన్ మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బషీరుద్దీన్‌ను కన్నబాబు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

**ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మైనారిటీ సెల్ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. మైనారిటీ వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

**అబ్దుల్ బషీరుద్దీన్ మాట్లాడుతూ** తనపై విశ్వాసం ఉంచి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ మైనారిటీ వర్గాలకు అండగా నిలుస్తానన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ జెనరల్ సెక్రటరీ కరీం బాషా, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మయూరి అలీషా, మండల మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఎండి అన్సారీ బేగ్, మండల పబ్లిసిటీ సెక్రటరీ మహమ్మద్ అహ్మద్, సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.





# శబ్దకాలుష్య కారక సైలెన్సర్లు ధ్వంసం

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : కాకినాడ ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ బ్యూరో, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** శబ్ద తీవ్రతను అధిక స్థాయిలో కలుగజేస్తూ న్యూసెన్స్ చేస్తూ మార్పు చేసిన సైలెన్సర్లను అమర్చిన వాహనాలపై అపరాధ రుసుం విధించి సైలెన్సర్లు ధ్వంసం చేశామని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ భానుగుడి దగ్గరలో ఉన్న ట్రాఫిక్ టు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమా



వేశంలో ఎస్పీ మాట్లాడుతూ మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లో కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 60 డిసిమల్ దాటి శబ్దం రావడం వలన ఆ శబ్ద కాలుష్యాన్ని కలుగచేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. మరియు ఆ శబ్ద కాలుష్యానికి చెవుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వాహనదారులకు, పాదదారులకు గుండెకు సంబంధించిన రోగాలు రావడం, ఇతర అనారోగ్య సమస్యలు కలుగచేస్తూ ఇతర వాహన దారులు, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహన దారులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మాడిఫైడ్ సైలెన్సర్లు కలిగిఉన్న వాహనాలను గుర్తించి, సదరు వాహన దారులకు జరిమానాలు విధిస్తున్నట్లు ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. అలాగే మోటారు వాహన చట్టం ప్రకారము శబ్దకాలు ష్యశీ కలిగించే సైలెన్సర్లు కలిగి ఉన్న వాహణదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలకు అమర్చిన సుమారు రూ.22,50,000/-లు విలువ చేసే 540 మాడిఫైడ్ సైలెన్సర్లను వాహనముల నుండి తొలగించి మాడిఫైడ్ సైలెన్సర్లను జప్తు చేసారు. 2025 సంవత్సరములో 169 కేసులకు గాను 2,20,500 రూపాయలు అపరాధ రుసుము మరియు 2026 సంవత్సరములో 841 కేసులకు గాను 12.61,605 రూపాయలు అపరాధ రుసుము, రెండు సంవత్సరములకు గాను మొత్తము 1010 కేసులకు గాను 14,82,105 రూపాయలు అపరాధ రుసుము విధించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎం కిషోర్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ టు సిఐ డి రామారావు, ట్రాఫిక్-1సీఐ ఎన్ రమేష్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాల జె.ఎన్.వి ఏర్పాటుకు వినతి

**కాకినాడ బ్యూరో, 11 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ ఎంపి లింగమనేని రమేష్ న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి కలిసి, పునర్వ్యవస్థీకరణతో ఏర్పడిన కొత్త జిల్లాలతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలో జె ఎన్ వి లను ఏర్పాటు చేయాలనివినతిపత్రం సమర్పించారు. 2027-28 విద్యా సంవత్సరం నుంచే దశలవారీగా ప్రవేశాలు, విద్యాబోధన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన ఆవాస విద్య అందించేందుకు జిఎన్‌విలు కీలకమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం భూకేటాయింపులు, మౌలిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే కేంద్రం-ఏపీ ప్రభుత్వం-నవోదయ విద్యాలయ సమితి-రాష్ట్ర ఎంపీలతో ఉమ్మడి



సమీక్షా సమావేశం నిర్వహించి రోడ్‌మ్యాప్ ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# సమ సమాజ స్థాపన కోసం సీపీఐ జాతీయస్థాయిలో పోరాటాలు

## సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మల్యాద్రి




**గుంటూరు, 11 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నగర సమితి ఆధ్వర్యంలో పాదయాత్రలను ఆరవ రోజైన మంగళ వారం ఈరోజు సాయంత్రం చుట్టుగుంట హనుమాన్ నగర్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోట మాల్యాద్రి ప్రారంభించారు. సిపిఐ నగర కమిటీ సభ్యులు కామ్రేడ్.బి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. కామ్రేడ్ కోట మాల్యాద్రి మాట్లాడుతూ సమ సమాజ స్థాపన లక్ష్యంగా దేశవ్యాప్తంగా మార్పు కోసం పోరాటాలను విస్తృతంగా చేయబోతున్నామని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు అయినా ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోకపోగా ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. అధికారంలో రాకముందు నోటికొచ్చిన హామీలిచ్చి.. గద్దెనెక్కిన తర్వాత ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. దేశ రాజకీయాల్లో మార్పు రావాలి.. ప్రజాస్వామిక విధానాలు అమలు చేయ డంలో మార్పు రావాలన్నారు. అన్ని రంగాల్లో దేశం వెనకడుగు ఉందని, నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ మేడ హనుమంతరావు మాట్లాడుతూ.. నిరుద్యోగుల సమస్య పరిష్కారం కోసం, మతోన్మాదాన్ని వ్యతిరేకించడం లోను, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలోనూ మార్పు రావాలన్నారు. ఎన్నికల విధానంలో, ఆర్థిక విధానాల అమలులో, ధరల పెరుగుదల అరికట్టడంలో, కష్టించి పనిచేసే శ్రమ జీవుల జీవితాల్లో మార్పు రావాలని ఇవన్నీ జరగాలంటే 12 ఏళ్లుగా ఢిల్లీ గద్దెపై కూర్చొని నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్న బిజెపి అధికారం నుంచి మార్చి వేయాలని పేర్కొన్నారు. సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ఐదు లక్షల చిన్న, పెద్ద పరిశ్రమలు మూతబడి ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోయి పరిస్థితి ఉత్పన్నం అవుతూ ఉందని అన్నారు. దేశంలో సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశమందుతున్నాయని, బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థ విజృంభించి ప్రజలను దోచుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చుట్టుగుంట హనుమాన్ నగర్1,2,3,4 లైన్లలో 70 సంవత్సరాల గా నివసిస్తున్న ప్రజల ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, ఏటి అగ్రహారం 11,12 లైన్లో, హనుమాన్ నగర్ రెండో లైన్ లో కరెంటు కోతలతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ అధికారులపై మండిపడ్డారు. తక్షణమే విద్యుత్ అధికారులు కరెంటు కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17వ తేదీన నగరంలోని గాంధీ పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ రావుల అంజి బాబు, నగర కమిటీ సభ్యులు నూతలపాటి వెంకటేశ్వరరావు, మంగా శ్రీనివాసరావు, నగర సమితి సభ్యులు ఆకిటి రామచంద్రుడు, రెడ్డయ్య (చిన్న) షేక్ బాషా, రఘు,సిద్దూ, కాశీ రత్నకుమారి, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ అండ్ మెరిట్స్ స్కాలర్షిప్ 2025 పరీక్షలలో జిఎన్ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత



**విజయవాడ, 11 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నేషనల్ మీన్స్ అండ్ మెరిట్స్ స్కాలర్షిప్ 2025 సంవత్సరం జరిగిన పరీక్షలలో జిఎన్ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఈ విద్యార్థులకు ఐదు సంవత్సరాలు పాటు సంవత్సరానికి 12 వేల రూపాయల స్కాలర్షిప్ వస్తుంది. ఇది ఒక గొప్ప విజయం. విద్యార్థుల సత్తాను నిరూపించిన పరీక్ష. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వి రవికుమార్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మానవతా ట్రస్ట్ వేమూరి బాబురావు విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారని అలాగే మీ కృషిని ఇలాగే కొనసాగించాలని సూచించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చినటువంటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వరరావు మరియు కరీమున్నీసా మాట్లాడుతూ విద్యార్థులు వారు చేసిన కృషి ఈ విజయానికి కారణం అని తెలిపారు. **విజేతల పేర్లు:** చేబ్రోలు రూపానంద భాస్కర్ (తండ్రి లేరు, తల్లి నిర్మలాదేవి ఇంటి దగ్గర చిన్న చిన్న పనులు చేసు కుంటారు.) ఈ విద్యార్థి ఎన్టీఆర్ జిల్లాలో 124 మార్కులతో ఐదో ర్యాంకులో నిలిచాడు. బట్ట నిఖిల్ కుమార్ (తండ్రి చిట్టిబాబు హోటల్లో వంట చేస్తారు సంధ్య తల్లి ఇంటి దగ్గరే ఉంటారు) పగడాల ఆకాంక్ష (తండ్రి బాలకోటయ్య ఆటో నడుపుతారు ,తల్లి రోజువారి కూలీ) షేక్ హమీద్ (తండ్రి సుబాని పూల వ్యాపారం ,తల్లి అత్త నుండి దగ్గరే ఉంటారు) కణితి దివ్య సాయి (తల్లి భారతి ఇంటి దగ్గర ఉంటారు ,తండ్రి సన్యాసిరాజు బంగారు షాప్ లో కూలి).

# కేసీఆర్ హయాంలోనే బాన్సువాడ అభివృద్ధి

**ఆయనెన్నడూ మోసం చేయలేదు.. అన్నం పెట్టినోళ్లను మరువొద్దు**

**అభివృద్ధికి సహకరిస్తానని సీఎం చెబితేనే కండువా కప్పుకొన్నా..**

**సీఎం మాటనే మంత్రులు వింటలేరు**

**పొంగులేటి, భట్టి, వేంకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందిస్తలేరు..**

**కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం**

**బాన్సువాడ, ఆగస్టు 11:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, అందుకు తానే సాక్ష్యమని ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, ప్రభు త్వం, సీఎం రేవంత్‌పై ఆయన సంచలన వ్యా ఖ్యలు చేశారు. కార్యక్రమంలో పోచారం మా ట్లాడుతూ అప్పట్లో కేసీఆర్ మంజీరాపై నాలు గు చెక్‌డ్యామ్‌లు మంజూరు చేశారని గుర్తు చేశారు. అన్నం పెట్టిన వారిని ఎప్పుడూ మరచిపోనని స్పష్టంచేశారు. రాజకీయ పరిణామా లు, కొంతమంది దుర్మార్గుల కారణంగా పార్టీ మారాల్సి వచ్చిందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొం టే, తన చేతిలో ఓడిపోయిన ఓ వ్యక్తి వచ్చి ఇబ్బంది పెట్టినట్టు తెలిపారు. బడాపహాడ్ ఉర్సు, బాన్సువాడలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలోనూ ఇదే విధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కోనాపూర్‌లో రెసిడెన్షియల్ స్కూల్‌కు తాను భూమిపూజ చేస్తే, ఏనుగు రవీందర్‌రెడ్డి డిప్యూటీ ఈఈని పిలిపించుకొని ఇష్టమొచ్చినట్టు తిట్టాడని తెలిపారు.

## సీఎం వచ్చి రమ్మంటేనే వెళ్లా..

గతంలో మంత్రి పొంగులేటి తనకు ఫోన్ చేశారని, మా ఇంటికి వస్తున్నానని చెబితే ఆహ్వానించానని పోచారం తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల బిల్లులు రూ.70 కోట్లు, కార్యకర్తలు చేసిన పనులకు సంబంధించి రూ.100 కోట్లు ఇవ్వాలని, నిలిచిన స్కూళ్లు, దవాఖాన ల నిర్మాణాలతో పాటు సిద్ధాపూర్, ఇతర లిఫ్ట్ పనులు కూడా పూర్తి చేయాలని పొంగులేటికి చెప్పానని పోచారం వివరించారు. వెంటనే పొంగులేటి సీఎం రేవంత్‌కు ఫోన్ చేసి, తనతో మాట్లాడించారని పేర్కొన్నారు. పొద్దున్నే మా ఇంటికి అల్పాహారానికి వస్తానని సీఎం చెబితే, ఆహ్వానించినట్టు తెలిపారు. నియోజకవర్గంలో ని సమస్యలన్నీ సీఎంకు వివరిస్తే, ఆరు మాసా ల్లో పూర్తి చేస్తానని హామీ ఇవ్వడంతోనే కండు వా కప్పుకొన్నానని చెప్పారు. అది కూడా జాతీయ కండువా అని, చేతి గుర్తు, ఇందిరమ్మ బొమ్మతో ఉన్నది కాదని తెలిపారు.

## రేవంత్‌నే ప్రశ్నించిన..

నవంబర్ 7న సీఎం ఇంట్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి నిధులపై తాను సీఎం రేవంత్ ను ప్రశ్నించానని తెలిపారు. ఇప్పటివరకూ ఏం ఇవ్వలేదా అని సీఎం రేవంత్ అడిగితే 'ఎస్‌డీఎఫ్ వంద కోట్లు ఉంటే రూ.30 కోట్లు.ల. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల బిల్లులు 70 కోట్లు వచ్చేది ఉంటే రూ.20 కోట్లు ఇచ్చినట్టు చెప్పానని తెలిపారు. 'మిగిలిన పనులన్నీ పే మెంట్‌లు రాక ఆగిపోతున్నయ్. కాంట్రాక్టర్లు పని చేయమంటే చేస్తలేరు. దవాఖాన నిర్మాణ ప నులు బంద్ అయినయ్. సిద్ధాపూర్ రిజర్వాయర్ కాంట్రాక్టర్‌కు రూ.40 కోట్లు ఇవ్వాలి. దీంతో అతడు బంద్ చేసిండు. నేను వచ్చింది వీటి కోసమే కదా' అని రేవంత్‌కు చెప్పానని పోచారం వివరించారు. సీఎం.. తన వద్ద లిస్టు తీసుకొని రెండు వాయిదాల్లో బిల్లులను ఇచ్చేయాలని పక్కనే ఉన్న భట్టి, పొంగులేటికి చెప్పినట్టు పేర్కొన్నారు. తెల్లారి నుంచి ఫోన్ చేస్తే అటు భట్టి, పొంగులేటి ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని అసహనం వ్యక్తంచేశారు. జనవరి 4న అసెంబ్లీలో సీఎంను కలువగా.. మరోసారి ఆయన మంత్రులు భట్టి, పొంగులేటి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డికి చెప్పినా వాళ్లు ఫోన్లు లిఫ్ట్ చేస్తలేరని మండిపడ్డారు. పార్టీలో చేరితేనే నిధులు ఇస్తమన్నరు రాష్ట్రంలో కొందరు మంత్రులు ముఖ్యమంత్రి మాట కూడా వినడం లేదని పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడిగితే మంత్రులు ఫోన్లు కూడా ఎత్తడం లేదని అసహనం వ్యక్తంచేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని సీఎం చెబితేనే కండువా కప్పుకొన్నానని వెల్లడించారు. వేం నరేందర్‌రెడ్డికి తాను 50 సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని వాపోయారు. గతంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల బిల్లులు ఇప్పించాలని మంత్రి పొంగులేటిని అడిగితే, రవీందర్‌రెడ్డి ఇవ్వొద్దన్నాడని చెప్పినట్టు పేర్కొన్నారు. రోడ్ల వెడల్పు పనులకు టెండర్లు పిలిస్తే వాటిని సైతం రద్దు చేయించాడని తెలిపారు. చివరకు తన కుమారుడు భాస్కర్‌రెడ్డిని రేవంత్‌రెడ్డి తమ్ముడు కృష్ణారెడ్డి వద్దకు పంపించి తమ సమస్యలు చెప్పినట్టు పేర్కొన్నారు. అయితే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదని, పార్టీలో చేరితేనే బిల్లులు ఇస్తామని కృష్ణారెడ్డి చెప్పినట్టు తెలిపారు. కేసీఆర్‌ను మోసం చేసి రావడం తనతో కాదని భాస్కర్‌రెడ్డితో తాను చెప్పానని వెల్లడించారు.

# ఎయిడ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

**నేడు హైదరాబాద్‌లో అవగాహనా ర్యాలీ**

**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్,ఆగస్ట్11 :** ఎయిడ్స్ రహిత తెలంగాణ తమ లక్ష్యమని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణెళి లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. హెచ్ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచ్ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించ కుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించ నున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. రేపు ఈ ర్యాలీని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్.. జెండా ఊపి ప్రారంభించనున్నారు. కాలేజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ర్యాలీలో పాల్గొననున్నారు.

# గల్లంతైన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది

**నటుడు ప్రకాశ్ రాజ్ సెల్ఫీ వీడియో**

**బెంగళూరు,ఆగస్ట్11 :** బెంగళూర్‌లో గల్లంతైన 65 లక్షల ఓట్లలో తనది కూడా ఉందని నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో ఓ సెల్ఫీ వీడియోను పంచుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణపై మాట్లాడారు. సర్' తర్వాత బెంగళూరు నియోజకవర్గంలో తొలగించిన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది. ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తోంది. నేను ఈ నియోజకవర్గంలోనే పుట్టాను. ఇక్కడే నివసించాను. చదువంతా ఇక్కడే పూర్తయింది. నటన నేర్చుకుంది కూడా ఇక్కడే. అన్నిటికంటే ముఖ్యంగా.. నేను ఈ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా కూడా పోటీ చేశాను. అయినా నా ఓటును తొలగించారని ఆ వీడియోలో చెప్పారు. మళ్లీ ఓటర్ కార్డు పొందడానికి ఏ డాక్యుమెంట్లు అడుగుతారో అని వ్యంగ్యంగా అన్నారు. తాను అన్నిటికీ సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

**సీఎం తమ్ముడి షెల్ కంపెనీకి ఐదెకరాల సర్కారీ భూమా?**

**ఒక ఉద్యోగీ లేని, లక్ష మూలధనం ఉన్న కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి ఎట్ల కేటాయించారు?**

**టెస్సెరాక్ట్ అనే షెల్ కంపెనీకి ప్రజాధనం దోచిపెడ్తరా?**

**కర్ణాటకలో మూడెకరాల కేటాయింపుపై లోకాయుక్త దర్యాప్తు జరిగితే.. తెలంగాణలో మౌనం ఎందుకు?**

**భూ కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపించాలి**

**రేవంత్ కుటుంబ అక్రమాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తం**

**అవసరమైతే లోకాయుక్తను, కోర్టులనూ ఆశ్రయిస్తం**

**అనుముల బ్రదర్స్ లూటీపై తేల్చేదాకా పోరాడుతం**

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఆగస్ట్11 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానుల వుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు. సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి చైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్‌ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్‌ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

**చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం**

**యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి**

**నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి**

**ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు**

**సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్**

**ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్11 :** నిషేధిత ఆస్తుల పిఓబి / 22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహాణీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలోహైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రార్లత్రో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.

22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లకు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సమీక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు. సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు. ఏ చిన్న తప్పుచేసినా క్షమించేదిలేదు, కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే జిల్లా సబ్ రిజిస్ట్రార్‌లు కలెక్టర్ దృష్టికిగాని ఐజీ దృష్టికి గాని తీసుకురావాలి. పిఓబీ జాబితాలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను గుడ్డిగా తిరస్కరించకుండా మూడు రోజుల సమయం తీసుకొని ఎందుకు తిరస్కరించవలసి వస్తుందన్న వివరాలను తెలియజేయాలి. పిఓబీకి సంబంధించి వచ్చిన ప్రతి దరఖాస్తును ఇకనుండి తహశీల్దార్‌కు పంపకుండా నేరుగా కలెక్టర్‌కే పంపించాలి. కలెక్టర్ నుండి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నుండి కలెక్టర్ మధ్యనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి, గతంలో నాన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్, పీఓబీ జాబితాలు వేర్వేరుగా ఉండేవి. వీటిని సమీకృతం చేయడం వలన సబ్ రిజిస్ట్రార్ పరిశీలనలో కొన్ని ఆస్తులు, నిషేధిత జాబితాలో ఉన్నట్లు కనిపిస్తున్నందున మొత్తం రిజిస్ట్రేషన్ ఆపుతున్నారని ఫిర్యాదుల వస్తున్నాయి. తాజాగా అప్‌లోడ్ చేస్తున్న సమాచారంతో సరిపోల్చుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ లతో సమావేశం నిర్వహించి ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి తెలియజేసి తక్షణం అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ ఐ.జి. ని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంత్, ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ లు పాల్గొన్నారు.

# జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

**మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయూ**



**హైదరాబాద్,ఆగస్ట్11 :** గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో భేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసి ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్‌ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్, యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, ఇడి శ్రీను కొసరాజు, అనుమిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంకకు షాకిచ్చేందుకు గిల్-గంభీర్ మాస్టర్‌ప్లాన్

## ప్రాక్టీస్‌లోనే ప్రణాళికలు అమలు!

**శ్రీలంక పేసర్ల రివర్స్ స్వింగ్‌పై భారత్ ప్రత్యేక ఫోకస్**

**ప్రాక్టీస్ పిచ్‌ను నాలుగో రోజు వికెట్‌లా సిద్ధం చేసిన వైనం**

**గిల్ పాత, కొత్త బంతులతో రివర్స్ స్వింగ్ సాధన**

**శ్రీలంక మైదానాల్లో బంతి త్వరగా పాతబడే అవకాశం**

**ఇప్పటికే మూడు రోజుల వార్మప్ మ్యాచ్ ఆడిన భారత్**




శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్న భారత జట్టు.. స్పిన్‌తో పాటు పేసర్ల నుంచి ఎదురయ్యే ముప్పుపైనా ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆగస్టు 15 నుంచి రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని టీమ్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాచ్‌లో ఎదురయ్యే పరిస్థితులకు తగ్గట్టుగా ప్రాక్టీస్ చేయాలని భావించింది. ఎన్‌సీసీ మైదానంలో ప్రాక్టీస్ కోసం ఉపయోగించిన పిచ్‌ను.. శ్రీలంక 'ఎలెవన్'తో జరిగిన వార్మప్ మ్యాచ్ పిచ్ తరహాలో సిద్ధం చేయాలని గ్రౌండ్ సిబ్బందికి సూచించింది. పిచ్‌పై పగుళ్లు వచ్చేలా చేసి.. నాలుగో రోజు వికెట్‌ను పోలిన పరిస్థితులు కల్పించారు. బంతి రివర్స్ స్వింగ్ అయ్యే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని భారత బ్యాటర్లు ఫుట్‌వర్క్‌పై ప్రత్యేకంగా సాధన చేశారు. నెట్ సెషన్‌లో గిల్ ముగ్గురు త్రో-డౌన్ నిపుణుల నుంచి బంతులు ఎదుర్కొన్నాడు. పాత, కొత్త కూకాబుర్రా బంతులతో రివర్స్ స్వింగ్‌ను ఎదుర్కొనేలా సాధన చేశాడు. అనంతరం అకీబ్ నబీ నుంచి సెమీ-ఓల్డ్ బంతులతో బౌలింగ్ చేయించుకుని మరింత ప్రాక్టీస్ చేశాడు. గాలె పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే శ్రీలంక మైదానాల్లో బంతి త్వరగా పాతబడుతుందని.. దీంతో రివర్స్ స్వింగ్ కీలకంగా మారొచ్చని టీమ్ మేనేజ్‌మెంట్ అంచనా వేసింది. భారత్ ఇప్పటికే శ్రీలంక 'ఎలెవన్'పై మూడు రోజుల వార్మప్ మ్యాచ్ ఆడింది. శ్రీలంక మాత్రం ఎలాంటి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడకుండానే సిరీస్‌లోకి దిగుతోందని మాజీ పేసర్ ఫర్వేజ్ మహరూఫ్ తెలిపారు. భారత బ్యాటింగ్‌పై సందేహాలు ఉన్నా.. సిరీస్‌కు ఆతిథ్య జట్టు కంటే భారత్ మెరుగ్గా సిద్ధమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# లైంగిక దాడి ఆరోపణలు..

## ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్



ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్న బెంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్ అయ్యాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డాడని, బెదిరింపులకు గురిచేశాడని ఓ మెడికల్ విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. కలకత్తా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. హూగ్లీ రూరల్ ఎస్పీ కున్వర్ భూషణ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. డమ్ డమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమామీ సిటీలో అభిషేక్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఏడాది జూన్‌లో ఓ మెడికల్ విద్యార్థిని అభిషేక్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. గత మూడేళ్లుగా తాము రిలేషన్‌షిప్‌లో ఉన్నామని, గత ఏడాది నుంచి అభిషేక్ తనను దూరం పెడుతున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి పలుమార్లు లైంగిక సంబంధం పెట్టుకున్నాడని, ఇప్పుడు పెళ్లికి నిరాకరిస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. అంతేకాకుండా తనపై దాడి చేసి, తీవ్రంగా బెదిరించాడని కూడా ఫిర్యాదులో తెలిపింది. ఈ కేసులో అభిషేక్‌ను అరెస్ట్ చేయాలని కలకత్తా హైకోర్టు పోలీసులను ఆదేశించింది. గతంలో అభిషేక్ ఈ ఆరోపణలన్నింటినీ ఖండించాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన పోరెల్, 2023 నుంచి ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. బెంగాల్ తరఫున ఫస్ట్-క్లాస్, లిస్ట్ ఏ మ్యాచ్‌లతో పాటు ఇండియా-ఏ జట్టు తరఫున కూడా ఆడాడు.

## 15 ఏళ్లకే కోట్లు.. సచిన్ రికార్డు బ్రేక్ చేసిన కుర్రాడి బ్రాండ్ వ్యాల్యూ తెలిస్తే షాకే!

భారత క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్నాడు 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే భారత జట్టులోకి అడుగుపెట్టి, అతి పిన్న వయసులో దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ రికార్డును వైభవ్ బద్దలుకొట్టాడు. మైదానంలో తన అద్భుత ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఈ యువ కెరటం, ఇప్పుడు బ్రాండ్ల ప్రపంచంలోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. అతి చిన్న వయసులోనే అతని బ్రాండ్ విలువ కోట్లకు పడగలెత్తింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన తర్వాత వైభవ్ బ్రాండ్ విలువ అమాంతం పెరిగింది. నివేదికల ప్రకారం.. ప్రస్తుతం అతను ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్ కోసం కోటి రూపాయలకు పైగా వసూలు చేస్తున్నాడు. ఐపీఎల్ జీతం, మ్యాచ్ ఫీజులు, దేశవాళీ క్రికెట్, బ్రాండ్ ఒప్పందాల ద్వారా ఇప్పటికే అతని నికర ఆస్తి రూ. 7 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. ఇంత చిన్న వయసులో భారీ వాణిజ్య ఒప్పందాల ఒత్తిడి లేకుండా అతని కుటుంబం జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, ప్రముఖ బ్రాండ్లు అతని కోసం క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ పలు పెద్ద బ్రాండ్లకు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నాడు. ప్రముఖ స్పోర్ట్స్ పరికరాల సంస్థ 'సరీన్ స్పోర్ట్స్ (ఎస్ఎస్)'తో అతను ఏడాదికి రూ. 50 లక్షల విలువైన ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ సంస్థ 'వైభవ్ సూర్యవంశీ ఎడిషన్' పేరుతో ప్రత్యేక బ్యాట్లను కూడా మార్కెట్లోకి విడుదల చేసింది. హెల్త్ డ్రింక్ 'కంప్లాన్' కోసం "థోడా ప్లాన్, థోడా కంప్లాన్" యాడ్ క్యాంపెయిన్‌లో నటించాడు. యువతను లక్ష్యంగా చేసుకుని 'గూగుల్ పే' రూపొందించిన యాడ్‌లో తల్లిదండ్రుల అకౌంట్‌కు లింక్ చేసిన యూపీఐని సురక్షితంగా ఎలా వాడాలో చూపించాడు. ఐపీఎల్ సమయంలో సహచర ఆటగాడు ధ్రువ్ జురెల్‌తో కలిసి రెడ్ బుల్ ఛాలెంజ్‌లో కూడా పాల్గొన్నాడు. ఇటీవల, ఝార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం వైభవ్‌ను





తమ ఆరోగ్య శాఖకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. రాష్ట్రంలోని యువతకు ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై స్ఫూర్తినిచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు జార్ఖండ్ ఆరోగ్య మంత్రి 2026 మేలో ప్రకటించారు. క్రికెట్ ప్రయాణం ఇంకా తొలి దశలోనే ఉన్నప్పటికీ, వైభవ్ మైదానంలోనే కాకుండా వాణిజ్య ప్రపంచంలోనూ ఓ బలమైన శక్తిగా ఎదుగుతున్నాడు.

## భారత ఆటగాళ్లను 'చీటర్స్' అన్న సంగక్కర.. ఏళ్ల తర్వాత బయటపెట్టిన ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, శ్రీలంక క్రికెట్ దిగ్గజం కుమార సంగక్కర మధ్య మైదానంలో జరిగిన ఓ తీవ్ర వాగ్వాదాన్ని ఏళ్ల తర్వాత బయటపెట్టాడు. 2005లో జరిగిన ఓ టెస్ట్ మ్యాచ్‌లో సంగక్కర తనను, భారత ఆటగాళ్లను 'మోసగాళ్లు (చీటర్స్)' అని పిలుస్తూ వ్యక్తిగత దూషణలకు దిగాడని పఠాన్ సంచలన విషయాలు వెల్లడించాడు. అయితే, ఆ తర్వాత ఐపీఎల్ పుణ్యమా అని ఇద్దరూ మళ్లీ కలిసిపోయి మంచి స్నేహితులుగా మారినట్లు కూడా తెలిపాడు.

### అసలేం జరిగిందంటే..!


2005లో శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఢిల్లీలో జరిగిన రెండో టెస్టులో ఈ ఘటన చోటుచేసుకుంది. మ్యాచ్ మధ్యలో బంతుల బాక్సును మార్చడంపై శ్రీలంక ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా సంగక్కర దీనిపై చాలా ఆగ్రహంగా ఉన్నాడు. అదే సమయంలో జట్టు యాజమాన్యం కోరిక మేరకు ఇర్ఫాన్ పఠాన్ ఓపెనర్‌గా బ్యాటింగ్‌కు దిగాడు. ఈ వివాదం గురించి తనకు ఏమాత్రం తెలియదని పఠాన్ పేర్కొన్నాడు. "నేను ఓపెనర్‌గా బరిలోకి దిగి 93 పరుగులు చేశాను. ఆ ఇన్నింగ్స్‌లో ముత్తయ్య మురళీధరన్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు కొట్టాను. కొత్త బంతితో మురళీధరన్‌ను సిక్సర్లు కొట్టడమంటే ప్రత్యర్థి ప్రణాళికలను దెబ్బతీసినట్లే. అది చూసి సంగక్కర అకస్మాత్తుగా స్లెడ్జింగ్



మొదలుపెట్టాడు. 'మీరు మోసగాళ్లు, మీ తల్లిదండ్రులు మీకు ఇవే నేర్పిస్తారా' అంటూ వ్యక్తిగత దూషణలకు దిగాడు. అతను వ్యక్తిగతంగా మాట్లాడటంతో నేను కూడా గట్టిగానే సమాధానం ఇచ్చాను. కానీ, గొడవ మొదలుపెట్టింది అతనే" అని పఠాన్ ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నాడు.

### ఐపీఎల్‌లో మళ్లీ కలిశారిలా..!

మైదానంలో శత్రువుల్లా పోట్లాడుకున్న ఈ ఇద్దరూ 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో కింగ్స్ XI పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్) జట్టుకు ఆడారు. వేలం తర్వాత సంగక్కరతో కలిసి ఆడాల్సి వస్తుందని తెలిశాక ఇబ్బందిగా అనిపించిందని పఠాన్ అన్నాడు. "వేలం తర్వాత సంగక్కర, నేను ఒకే జట్టులో ఉన్నామని తెలిసింది. మేం అతని కుటుంబంతో కలిసి భోజనం చేస్తున్నప్పుడు ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. నేనే చొరవ తీసుకుని అతనికి క్షమాపణ చెప్పాను. అతను కూడా నన్ను క్షమించమని కోరాడు. అప్పటి నుంచి మేం మంచి స్నేహితులం అయ్యాం. మైదానంలో భావోద్వేగాలు ఎక్కువగా ఉంటాయి, పొరపాట్లు జరుగుతాయి. కానీ, వాటిని ఎంత పరిణతితో పరిష్కరించుకున్నామన్నదే ముఖ్యం" అని పఠాన్ వివరించాడు.



# శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

## దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ


రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆయనో నక్క.. నేను మాత్రం విశ్వాసమున్న కుక్కను

బాలీవుడ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్, ప్రముఖ నటుడు నసీరుద్దీన్ షాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ దేశంలో తింటూ, పొరుగు దేశం కోసం పోరాడతారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల నిరసనలపై బాలీవుడ్ ప్రముఖుల మౌనం గురించి గతంలో నసీరుద్దీన్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ వివాదం మరోసారి రాజుకుంది. ఇటీవల నటుడు పియూష్ మిశ్రా, నసీరుద్దీన్ షా వ్యాఖ్యలను ప్రస్తావించిన ఓ వార్తను కంగనా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ సందర్భంగా నసీరుద్దీన్‌ను ఉద్దేశిస్తూ.. "నిజం చెప్పాలంటే ప్రతి ఒక్కరూ ఎవరో ఒకరికి కుక్కలే. కానీ, నేను ఏ ఇంటి (దేశం) రొట్టె తింటున్నానో, ఆ ఇంటికి కాపలా కాస్తున్నందుకు, దాని కోసం పోరాడుతున్నందుకు గర్వపడుతున్నాను. నసీర్ సాబ్ ఈ దేశపు తిండి తింటారు. కానీ, పొరుగు దేశం కోసం పోరాడతారు" అని కంగనా రాసుకొచ్చారు. ఆయన్ను ఓ 'నక్క' (లోమ్డీ) అని అభివర్ణించిన కంగనా, తాను మాత్రం విశ్వాసపాత్రమైన కుక్కగా ఉండటానికే ఇష్టపడతానని స్పష్టం చేశారు. గతంలో విద్యార్థుల నిరసనలపై బాలీవుడ్ ప్రముఖులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించినప్పుడు నసీరుద్దీన్ షా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "నోట్లో ఎముక ఉన్న కుక్క మొరగదు. ఆ ఎముక కిందపడగానే లేదా పళ్లు విరగ్గొట్టగానే అప్పుడు మొరుగుతుంది" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలకు మద్దతుగా పియూష్ మిశ్రా మాట్లాడుతూ, షా వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఇప్పుడు ఏ 'కుక్కలు' మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. ఈ వార్తను షేర్ చేస్తూనే కంగనా నసీరుద్దీన్‌పై విరుచుకుపడ్డారు.గతంలో కూడా కంగనా విద్యార్థుల ఉద్యమాలను విమర్శిస్తూ, యువతలో ఒక వర్గాన్ని 'గట్టర్ చాప్' అని సంబోధించి వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే.



# పళ్ల బురుసు ఓ సందేశాత్మక చిత్రం





'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్ట్రిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.



# మోహన్ లాల్ కుమార్తె విస్మయ

## తుడక్కం మూవీతో అరంగేట్రం

మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ. 2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ. 6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.




# కలెక్షన్లలో కనకరాజు దూకుడు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342